**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.04-05-2012న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/125- హైదరాబాదు నగరపాలక సంస్థ చట్టము, 1955 నందలి సెక్షను 226 (3) ననుసరించి ప్రతి 5 సంవత్సరములకు నగరము నందలి అన్ని భవనములు, స్థలములు, ఆస్థులపై ఆస్థి పన్నును సవరణ చేయవలసియున్నది. విజయవాడ నగరపాలక సంస్థ నందు 2007-2008 సంవత్సరము నందు అనగా ది.1-10-2007 నుండి అమలగునట్లు, చివరిసారిగా పన్ను రివిజను చేయబడి ది.30-09-2012 నాటికి ఐదు సంవత్సరములు పూర్తి అగుచున్నందున, సదరు పన్ను రివిజనును ది.1-10-2012 నుండి అమలగు విధముగా నగరపాలక సంస్థ చట్టము నందలి సెక్షను 212 మరియు హైదరాబాదు నగరపాలక సంస్థ అసెస్మెంటు ఆఫ్ ప్రాపర్టీ టాక్సు రూల్సు, 1990ల ప్రకారము ఆస్థి పన్ను రివిజన్కై చర్యలు చేపట్టవలసియున్నది. అంతేకాక నగరములో జోనల్ విధానములో పన్ను విధింపును ది.01-04-2001 నుండి మొట్టమొదటిసారిగా అమలుచేయబడినదని దరిమిలా ది.01-10-2007 నుండి అమలగునట్లుగా అద్దె విలువలను మదింపు చేసినప్పటికి ప్రభుత్వము వారి G.O.Ms. No.635 MA., dt.27-08-2007 ననుసరించి సదరు అద్దె విలువల సవరణను నివాసేతర భవనములకు మాత్రమే అమలు చేయబడి నేటికి నివాస భవనములకు ది.01-04-2001 నాటికి అద్దె విలువలనే అమలుపరుచుట జరుగుచున్నందున మరియు గత రివిజను ది.01-10-2007లో జరిగినందున ది.1-10-2012 నుండి అమలగునట్లుగా రివిజను చేపట్టవలసియున్నందున సదరు కార్యక్రమమును ది.1-05-2012 నుండి ఈ క్రింది పేర్కొనబడిన తాత్కాలిక షెడ్యూలును ప్రతిపాదించడమైనది.

| | చేపట్టవలసిన పని | పూర్తిచేయు తేదీ |
|---|---|---|
| 1 | నగరమును జోనులుగా విభజించు ప్రతిపాదన తయారు చేయుట | 21-05-2012 |
| 2 | ప్రస్తుత అద్దె విలువలపై 20% శాంపుల్ సర్వే నిర్వహించి డేటా సేకరణ | 21-05-2012 |
| 3 | జోన్ల వారీ అద్దె విలువలను నిర్ణయించి తగిన ప్రతిపాదన తయారుచేసి ఫారము "ఎ" నందు నోటిఫికేషను జారీ చేయుట. | 07-06-2012 |
| 4 | నోటిఫికేషను తదుపరి వచ్చు అభ్యంతరములు / సలహాలు పరిశీలించి పరిష్కరించుట. | 25-06-2012 |
| 5 | తుది నోటిఫికేషన్ ప్రచురణ | 30-08-2012 |
| 6 | ఫారము "బి" నందు వార్డు వారీ ఎసెస్మెంటు రిజిష్టర్లు తయారుచేసి సెక్షను 218 ప్రకారము నోటిఫై చేయుట. | 01-10-2012 |
| 7 | కొత్త జోనల్ రేట్ల ప్రకారము స్పెషల్ నోటీసులు తయారుచేసి జారీ చేయుట. | 31-10-2012 |

| | | |
|---|---|---|
| 8 | రివిజను పిటీషనుల స్వీకరణ | 30-11-2012 |
| 9 | రివిజను పిటీషనుల పరిష్కారము మరియు భవన యజమానులకు నిర్ణయించబడిన పన్ను మొత్తములను తెలియజేయు ఎండార్సుమెంట్లు పంపుట. | 15-01-2013 |

సదరు పన్ను రివిజను ద్వారా జరుగబోవు పెంపుదలను నగరపాలక సంస్థ వారి 2012-13 బడ్జెట్ ప్రతిపాదనలలో కూడా చూపుట ద్వారా కౌన్సిల్ వారి ఆమోదము పొందుట జరిగినది (సి.ఆర్. నెం.115, తేది: 25-2-2012) కనుక పై విధముగా పన్ను రివిజనుకు అవసరమైన చర్యలు చేపట్టుటకుగాను ఆమోదము కొరకు మరియు సదరు ప్రతిపాదించిన షెడ్యూలు కార్యక్రమమును ప్రభుత్వము వారికి తెలియచేయుటకు అనుమతి కోరుతూ ప్రతిపాదించిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (ఆర్.సి. ఎ1-116510 / 2012)

(కౌన్సిల్ తీర్మానము నెం.122, తేది: 24-04-2012 నందు వాయిదా వేయడమైనది)

పై తీర్మానము ననుసరించి, యివ్వబడిన సవరించిన షెడ్యూలు జతచేయడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**కౌన్సిల్ తీర్మానము నెం.122, తేది: 24-04-2012 ననుసరించి, యివ్వబడిన సవరించిన షెడ్యూలు** :

| | చేపట్టవలసిన పని | పూర్తిచేయు తేది |
|---|---|---|
| 1 | నగరమును జోనులుగా విభజించు ప్రతిపాదన తయారు చేయుట | 10-05-2012 |
| 2 | ప్రస్తుత అద్దె విలువలపై 20% శాంపిల్ సర్వే నిర్వహించి డేటా సేకరణ | 10-05-2012 |
| 3 | జోన్ల వారీ అద్దె విలువలను నిర్ణయించి తగిన ప్రతిపాదన తయారుచేసి ఫారము "ఎ" నందు నోటిఫికేషను జారీ చేయుట. | 30-05-2012 |
| 4 | ప్రతిపాదిత జోన్ల అద్దె విలువలపై వచ్చు అభ్యంతరములు / సలహాలు స్వీకరించుటకు చివరి తేది (15 రోజుల గడువులోగా) | 15-06-2012 |
| 5 | నోటిఫికేషను తదుపరి వచ్చు అభ్యంతరములు / సలహాలు పరిశీలించి పరిష్కరించుట. | 30-06-2012 |
| 6 | తుది నోటిఫికేషన్ ప్రచురణ | 15-07-2012 |
| 7 | ఫారము "బి" నందు వార్డు వారీ ఎసెస్‌మెంటు రిజిష్టర్లు తయారుచేసి సెక్షను 218 ప్రకారము నోట్సై చేయుట. | 30-07-2012 |
| 8 | ఎసెస్‌మెంట్ రిజిష్టర్ల నోటిఫికేషన్ తదుపరి వచ్చు అభ్యంతరములు స్వీకరణ చివరి తేది (21 రోజుల గడువులోగా) | 21-08-2012 |
| 9 | పై అభ్యంతరములు పరిశీలించి కొత్త జోనల్ రేట్ల ప్రకారము స్పెషల్ నోటీసులు తయారుచేసి జారీ చేయు కార్యక్రమ ప్రారంభము మరియు ముగింపు. | 21-08-2012 నుండి 05-09-2012 వరకు |
| 10 | రివిజను పిటీషనుల స్వీకరణ ప్రారంభము (నోటీసు అందిన 15 రోజులలోగా అభ్యంతరములు సమర్పించవచ్చును) మరియు ముగింపు. | 21-08-2012 నుండి 26-09-2012 వరకు |
| 11 | రివిజను పిటీషన్‌లపై విచారణ, పరిష్కారము మరియు భవన యజమానులకు నిర్ణయించబడిన పన్ను మొత్తములను తెలియజేయు ఎండార్సుమెంట్లు పంపుట. | 30-09-2012 |

(ఆర్.సి. ఎ1-116510 / 2012)

**డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ)** **క మీ ష న రు.**

**పు ర ప రి పా ల నా శా ఖ**

| | |
|---|---|
| శ్రీ బి.వి.ఎస్. నాగరాజు, | టు |
| అక్కౌంటెంటు మరియు | మహారాజశ్రీ ప్రత్యేక అధికారి, |
| మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి, | నగరపాలక సంస్థ, విజయవాడ |
| నగరపాలక సంస్థ, విజయవాడ వారి నుండి. | మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి |

<u>తేది. 10-05-2012</u>

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానము - పంపుట - గురించి.

-:-

ది.04-05-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌చార్జి

**<u>ది.04-05-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానము</u>**

1/125 - సదరు ప్రతిపాదనను ప్రభుత్వము వారి ఉత్తర్వుల కొరకు పంపుటకుగాను ఆమోదించుచూ తీర్మానించడమైనది.

| | |
|---|---|
| సం./- బి.వి.ఎస్. నాగరాజు, | సం./- యస్.ఎ.యం. రిజ్వీ, |
| అక్కౌంటెంటు మరియు | ప్రత్యేక అధికారి, |
| సెక్రటరీ ఇన్‌చార్జి, | విజయవాడ నగరపాలక సంస్థ |
| నగరపాలక సంస్థ, విజయవాడ. | మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా. |

// నకలు //

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.